www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 28 డిసెంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



కాకినాడలో ఎస్ఎఫ్ఐ 24వ రాష్ట్ర మహాసభలు బుధవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరగనున్న ఈ మహాసభలకు నెల్లూరు జిల్లా నుంచి పలువురు ప్రతినిధులు హాజరయ్యారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు ప్రతినిధులు హాజరు

మంత్రి 'కాకాణి' ఇల్లు ముట్టడి

సమస్యలు పరిష్కరించాలని బైఠాయింపు - 16వ రోజుకు చేరిన అంగన్‌వాడీల ఆందోళన

నెల్లూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 16 రోజుల నుంచి అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న విషయం విధితమే. మంత్రులు, సలహాదారులతో జరిగిన చర్చలు విఫలం కావడంతో అంగన్‌వాడీలు సమ్మెను యథావిధిగా కొనసాగిస్తున్నారు. బుధవారం ఐసిడిఎస్ పీడీ కార్యాలయం వద్ద నుంచి పొదలకూరు రోడ్డు లోని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఇంటి వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. మంత్రి ఇంటిని అంగన్‌వాడీ కార్యకర్తలు ముట్టడించారు. సిఐటియు నగర, రూరల్ కార్యదర్శులు జి నాగేశ్వరరావు, కిన్నెర కుమార్ మాట్లాడారు. అంగన్‌వాడీలు 16 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ఈ ప్రభుత్వం దున్నపోతు పై వర్షం పడిన చందంగా వ్యవహరించడం దుర్మార్గ మన్నారు. విధి లేని పరిస్థితుల్లో అంగన్‌వాడీలు సమ్మె కొనసాగించాల్సి వస్తోందన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలకే దిక్కులేదన్నారు. మంత్రులు సలహాదారులతో ఒరిగేది ఏమీ లేదన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అంగన్‌వాడీల కార్యకర్తలు, నాయకులు మంత్రి పిఎకు అందజేశారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, సిఐటియు నాయకులు బత్తల కష్ణయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కామాక్షమ్మ, రజిని, సంపూర్ణమ్మ, కుమారమ్మ, మల్లెమ్మ, కల్పన, రమాదేవి, రత్నమ్మ, శాంతి, హారతి పాల్గొన్నారు.

కందుకూరు : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం రిలే నిరాహార దీక్ష ముగిసిన తర్వాత ర్యాలీగా వెళ్లి ఎంఎల్ఎ మహీధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎంఎల్ఎ స్పం దిస్తూ ప్రభుత్వం దష్టికి సమస్యను తీసుకెళ్తానని తెలిపారు. కందుకూరు ప్రాజెక్టు కమిటీ నాయ కులు ఎస్.కె రహమతునిస,రాజేశ్వరి, ఎస్ సరస్వతి, ప్రభావతి, అనురాధ,ఉలవపాడు ప్రాజెక్టు నాయ కులు లతా రెడ్డి,మార్తమ్మ , ఇందిరా , రమాదేవి పాల్గొన్నారు. సిఐటియు నాయకులు జి వెంకటే శ్వర్లు ,ఎస్ఏ గౌస్, జీవీబీ కుమార్ పాల్గొన్నారు.

ఇంటూరి సంఘీభావం

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సిఎం జగన్ విస్మరించారని టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన అంగన్‌వాడీల దీక్షా శిబిరానికి వచ్చి ఆయన సంఘీభావం తెలిపారు. న్యాయబద్ధమైన అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉలవపాడు : అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ హెచ్చరించారు. ఉలవపాడు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మె నేటికి16వ రోజుకి చేరింది. బుధవారం జరిగిన ఆందోళనకు ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఉలవపాడు ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇంద్రావతి అధ్యక్షత వహించారు. జీవీబీకుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చర్చల్లో సమ్మెను నిర్వీర్యం చేసే విధంగా మాట్లాడటం దారుణ మన్నారు. చిత్తశుద్ధితో సమ్మెను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు కామాక్షమ్మ, ఎం పద్మ,కత్తి బుజ్జమ్మ, పి.రమణ,డి. రమాదేవి, నాగలక్ష్మి,ప్రవీణ, సిహెచ్ పద్మజ,పి ప్రసన్న,కె.శైలజ, శోభారాణి,పి.ధనలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో..

ఉలవపాడులో..

తోటపల్లిగూడూరు :అంగన్‌వాడీలు సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రేణుకమ్మ, శీనమ్మ, సిఐటీయు నాయకులు వేగూరు వెంకయ్య డిమాండ్ చేశారు. బుధవారం వరిగొండ పిహెచ్సి ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రేణుకమ్మ, సీనమ్మ, వేగూరు వెంకయ్య డిటి శివయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలోని ఆశా వర్కర్లు, అనుబంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

తోటపల్లి గూడూరులో..

కదంతొక్కిన మున్సిపల్ కార్మికులు

కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా- రెండో రోజుకు చేరిన నిరవధిక సమ్మె

నెల్లూరులో కార్మికుల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-నెల్లూరు : కరోనా సమయంలో ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించి 'కరోనా వారియర్స్'గా కీర్తించబడ్డ మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్నారు. బుధవారం రెండో రోజు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బారాషాహిద్ దర్గా గ్రౌండ్స్ నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన, ధర్నా నిర్వహించారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచలనరసయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసిన సమయంలో, ప్రతి పక్షహోదాలో ఎన్నికల ప్రచార సభల్లో మున్సిపల్ కార్మికులకు చేసిన హామీలు అమలు చేయకపోగా, అమలు చేయాలని కోరుతున్న కార్మికులపై బెదిరింపులకు పాల్పడటం దారుణమన్నారు. మరో రెండు రోజులోగా (29వ తేది నాటికి) మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో అత్యవసర విభాగాలైన తాగునీరు, విద్యుత్తు, సరఫరా విభాగాల్లో పనిచేసే కార్మికులు సైతం సమ్మె బాటపట్టేందుకు వెనుకాడరని హెచ్చరించారు. సిఎం జగన్ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలపై మాట తప్పడం సరికాదని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. సిఐటియు నగర నాయకులు పి సూర్యనారాయణ, ఐద్వా నగర కార్యదర్శి కత్తి పద్మ, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకులు అల్లాడి గోపాల్, రిటైర్మెంట్ పెన్షనర్ యూనియన్ నాయకులు సుధాకర్, మూలం ప్రసాద్, మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నాయకులు ఆర్.సునీల్, ఎం అశోక్,కామాక్షమ్మ, సుజాతమ్మ, దేశ మూర్తి, భాగ్యమ్మ, కొండమ్మ, సలోమి, జయకుమార్,బాలు, కష్ట మని మోహన్ బాబు,ఎం శ్రీనివాసులు, షబ్బీర్, మరియన్న ఉన్నారు.

కందుకూరు :మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు. శేషమ్మ అధ్యక్షత వహించారు. తక్షణమే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు పట్టణ నాయకులు ఎస్ఎ గౌస్ డిమాండ్ చేశారు. హామీలు అమలు కావాలన్నా కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ చేయాలన్నా పోరాటం ఒకటే పరిష్కార మార్గమన్నారు. కార్యక్రమంలో వద్దెముక్కల రమణమ్మ, ఎద్దు కొండమ్మ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

కందుకూరులో...

పారదర్శకంగా ఓటరు జాబితా పరిశీలన : కలెక్టర్

నెల్లూరు :జిల్లాలో పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్‌ను 2024 జనవరి, 12వ తేదీ నాటికి పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి పార దర్శకతతో స్వచ్ఛమైన ఓటరు జాబితాను రూపొం దించేలా కృషిచేస్తున్నట్లు కలెక్టర్ ఎం హరి నారా యణన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఓటరు జాబితా పునశ్చరణ, ఎన్నికల ఇతర సంబంధిత అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతోకలెక్టర్ హరి నారా యణన్ సమావేశం నిర్వహించారు కలెక్టర్ మాట్లాడుతూ, 2023 అక్టోబరు 27 నుంచి డిసెంబర్ 9వరకు స్వీకరించిన అభ్యంతరాలను 2024 జనవరి,12వ తేదీ నాటికి పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేలా కృషిచేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో బూత్ లెవెల్ ఏజెంట్లను పూర్తి స్థాయిలో నియమించుకోవాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు మరోసారి సూచించారు. ఓటర్ల జాబితాలో నూరుశాతం అర్హులైన ఓటర్లు నమోదైవుండాలనే ఉద్దేశ్యంతో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి వారం వివిధ రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తూ వారి వద్ద నుండి చిన్న ఫిర్యాదు అందినా వాటిని పరిశీలించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్క రిస్తామన్నారు. టిడిపి ప్రతినిధులు భువనేశ్వర ప్రసాద్, బి.ఎస్.పి ప్రతినిధులు శ్రీరాం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధులు బాల సుధాకర్, ఆం ఆద్మీ పార్టీ ప్రతినిధులు ధరణీ కుమార్ ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

బాలుడు అదృశ్యంపై కేసు నమోదు

నెల్లూరు : రామకోటినగర్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ తీవ్ర అనారోగ్యంతో రెండు రోజుల కిందట వైద్యచికిత్సల నిమిత్తం జిజిహెచ్ ప్రసూతి విభాగంలో చేరింది. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు తీసుకుంటూ తన నాలుగేళ్ల బాబుతో కలిసి ప్రసూతి వైద్యశాల విభాగం ఆరుబయట ఉండేది. గుర్తు తెలియని కొందరు వ్యక్తులు ఆ మహిళతో మాటామాటా కలిపి బిడ్డను తమకు ఇవ్వాలని నగదు ఆశ చూపారు. ఆమె నిరాకరించింది. ఈవ్యవహారం అంతా గమనిస్తున్న మరొకరు పాస్టర్‌గా పరిచయం చేసుకొని, చాక్లెట్లు తీసుకొచ్చి ఇవ్వడం వంటివి చేసి మచ్చిక చేసుకున్నాడని బాధితురాలు తెలిపింది. తన బిడ్డను దగ్గరకు తీసుకున్న వారే అపహరించి ఉంటారని తెలిపింది. దీనిపై 4వ నగర పోలీసు స్టేషన్ సిబ్బంది కేసు నమోదు చేసుకొని ముమ్మర గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

కాంగ్రెస్ గూటికి వైసిపి నాయకులు కిశోర్

తోటపల్లిగూడూరు : మండలంలోని మల్లికార్జునపురం పంచాయతీ కి చెందిన వైసిపి నాయకులు గద్దె కిశోర్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు సర్వేపల్లి నియోజకవ ర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పూ ల చంద్రశేఖర్ బుధవారం కిశో ర్ కు కాంగ్రెస్ పార్టీ కండువ క ప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వా నించారు. కిశోర్ తో పాటు ఆ యన అనుచరులు కాంగ్రెస్ లో చేరారు. నాయకులు పంటా శ్రీనివాసు ల రెడ్డి, నగరాజు, అంకయ్య ఉన్నారు.

'ఆడుదాం.. ఆంధ్రా' ఆటలు

గుడ్లూరు :ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఖోఖో, కబడ్డీ క్రీడలు బుధవారం నిర్వహించారు. గుడ్లూరుకు చెందిన క్రీడాకారులు రెండేసి జట్లుగా ఏర్పడి ఈ క్రీడల్లో సత్తా చాటారు. ఎంపిడిఒ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ క్రీడలు చేపట్టారు.

పోషకాహార కిట్లు పంపిణీ

గుడ్లూరు :గుడ్లూరు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో క్షయ రోగులకు వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు ఆధ్వర్యంలో పౌష్టికాహార కిట్లు క్షయవ్యాధి నివారణ మందులు ఉచితంగా బుధవారం అందజేశారు. 12 మంది రోగులను గుర్తించి పోషకా హారంతోపాటు మందులు అందజేశారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణానికి చెందిన ప్రముఖ మత్తు వైద్యులు డాక్టర్ శ్రీనివాసరావు కుమార్తె మంచాల తన్వీ టేబుల్ టెన్నిస్ ఆటలో అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (జాతీయ స్థాయి) విభాగంలో ఎంపికైంది. తన్వి విజయవాడ లోని శ్రీ చైతన్య విద్యా సంస్థలో 9వ తరగతి చదువుతున్నట్లు తన్వి తండ్రి డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. తన్వీ మరెన్నో విజయాలు సాధించాలని పలువురు వైద్యులు కొనియాడారు.

రైతులు లాభాలు పొందాలి : మానుగుంట

ప్రజాశక్తి-కందుకూరు : రైతులు వ్యవసాయ ఖర్చులు తగ్గించుకొని లాభాలు పొందేందుకు నిపుణుల సూచనలు పాటించాలని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. బుధవారం కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ధరల స్థిరీకరణపై సమీక్ష జరిగింది. మహీధర్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్లో పంటల ధరలు మద్దతు ధర రైతులకు వస్తుందా రాలేదనే విషయంపై చర్చించారు. పంటలను మార్కెట్ యార్డ్ గోడౌన్ లో పెట్టుకునే రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు ప్రయత్నాలు ప్రారంభిం చామని మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాసులు చెప్పారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

టిడిపి కార్యకర్తలకు సూచనలు

నెల్లూరు అర్బన్ :నగరంలోని నారాయణ మెడికల్ కాలేజ్‌లో 39 వ డివిజన్ టిడిపి మహిళా కార్యకర్తలతో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సమావేశం నిర్వహించారు. ఆయన వారికి పలు కీలక అంశాల పై దిశానిర్దేశం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక సంక్షేమానికి అభివద్ధికి సమాన ప్రాధాన్యత ఉంటుందన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, క్లస్టర్ ఇంఛార్జి అన్నంగి ప్రసాద్ పాల్గొన్నారు.

సర్క్యులర్ నెంబర్ 1/2019ను పటిష్టంగా అమలు చేయాలి : ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

ఎపిఎస్‌ఆర్‌టిసిలో ప్రభుత్వం సర్క్యులర్ నెంబరు 1/2019ను పటిష్టంగా అమలు చేయాలని పలు సంఘాలు తీర్మానం చేశాయి. బుధవారం నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలోని ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్క్యులర్‌ను ప్రక్కన పెట్టడం ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనం అయినా తర్వాత పని భారం పెరిగిందన్నారు. అధికారుల వేధింపులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్యదర్శి శివకుమార్, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జానా వెంకటేశ్వర్లు , ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ సర్క్యులర్ అమలకు అన్ని అసోసియేషన్ లు ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కట్టా. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జి.ఓ.70,71 అమలులో భాగంగా అనేక డిపోల్లో సస్పెన్షన్ లో మొదలయ్యాయన్నారు. ప్రభుత్వము పాత సర్క్యులర్లను అమలు చేసి, కొత్త నిబంధనలు కూడా వాటికి అనుగుణంగా అమలు చేయమనగా డిపో మేనేజర్లు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర కార్యదర్శి వెలగా. కష్ణారావు , జోనల్ కార్యదర్శి ఖాజావలి ,ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి కష్ణయ్య , జిల్లా ఆఫీస్ బ్యారర్లు ఎం. నాగేంద్ర, నరసింహులు జిల్లా లో అన్ని డిపోల నుంచి కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నేత సుందరయ్య

ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణ వైసిపి కార్యాలయంలో పార్టీ జిల్లా ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీ రావుల నరసింహారావు ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి ని బుధవారం కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నరసింహారావు మాట్లాడుతూ నిరంతరం తమకు సహాయ సహకారాలు అందిస్తూ అన్ని విషయాల్లో మార్గనిర్దేశం చేస్తున్న ఎంఎల్ఎకు మహీధర్ రెడ్డికి కతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు . ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. వైసిపి నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ తోకల కొండయ్య , మైనార్టీ యువజన విభాగం జిల్లా సెక్రెటరీ షేక్. మహబూబ్ బాషా ,ఆనం దపురం మురళి, హరిబాబు, బిసి నెల్లూరు జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ దాసరి బాలాజీ ఉన్నారు.



ఎంఎల్ఎకు ధన్యవాదాలు తెలియజేస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఆస్పత్రిలో నాణ్యతలేని భోజనం

గర్భిణులకు అందని పోషకాహారం - టిడిపి ఇన్‌ఛార్జి 'ఇంటూరి' పరిశీలనలో వెల్లడైన వాస్తవాలు

రోగులతో మాట్లాడుతున్న ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో దారుణమైన పరిస్థితులు నెలకొని, రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి ఇన్‌ఛార్జి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం మధ్యాహ్నం కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలలో పరిశీలించారు. జనరల్ వార్డు, గైనిక్ విభాగాలకి వెళ్లి రోగులతో మాట్లాడారు. వారికి అందుతున్న సౌకర్యాలు, వసతులు గురించి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్లకు బ్రేక్ ఫాస్ట్ అసలు ఇవ్వడం లేదని రోగులు తెలిపారు. బ్రెడ్డు, పాలు అందించడం లేదన్నారు. 150 మంది వరకు రోగులు ప్రతిరోజు ఉదయాన్నే బయటనుంచి అల్పాహారం తెచ్చుకొని తింటున్నామని తెలిపారు. భోజనం నాసిరకంగా ఉందని, తినలేక పోతున్నామని రోగులు తెలిపారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతలతో ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. ఫుడ్ కాంట్రాక్టర్, సక్రమంగా భోజనం సరఫరా చెయ్యకపోతుంటే, ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన నిలదీశారు. అనంతరం నాగేశ్వర రావు మీడియాతో మాట్లాడారు. రోగుల పట్ల వైసిపి ప్రభుత్వం ఎంత నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తుందో కనిపిస్తోందన్నారు. రోగులకు భోజనం సరఫరా చేసేందుకు రోజుకు ఒక్కొక్కరికి ప్రభుత్వం 80 రూపాయలు చెల్లిస్తున్నట్లు చెబుతోందని, అలాంటప్పుడు బ్రేక్ ఫాస్ట్ ఎందుకు పెట్టడం లేదని నాగేశ్వరరావు ప్రశ్నించారు. గైనకాలజీ విభాగానికి సంబంధించి ఆసుపత్రిలో నలుగురు డాక్టర్లకుగాను ఒక్కరు కూడా లేకపోవటాన్ని నాగేశ్వరరావు తీవ్రంగా తప్పుపట్టారు.ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ హోదాలో ప్రతినెల సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారో అర్థం కావడం లేదని, నెలకొక సమావేశం పేరుతో హడావుడి చేయడం తప్ప దానివల్ల ఎలాంటి ఉపయోగం లేదని నాగేశ్వరరావు విమర్శించారు. రోగులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని నాగేశ్వరం రావు హెచ్చరించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు గోచిపాతల మోషే, పొడపాటి మహేష్, షేక్ మున్నా, సవిడి బోయిన వెంకటకష్ణ పాల్గొన్నారు.

ఇంటింటా 'ఇంటూరి' ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, బైపాస్ రోడ్డు నిర్మాణం, మున్సిపాలిటీకి జగన్ ప్రకటించిన అదనపు నిధులు ఎంతవరకు వచ్చాయో ఎంఎల్ఎను గట్టిగా ప్రశ్నించాలని పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు నాయకులు నజీర్, షాకీర్, జిలాని, బాజీ, మునీర్, జిబిరుల్లా, కరీముల్లా, నవీద్, రబ్బాని , అమీరుల్లా, వలేటి వెంకటేశ్వర్లు ఉన్నారు.

లింగసముద్రం :మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయితీలోని అంబేద్కర్ నగర్‌లో రెండవ రోజు బాబు షఉరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను గురించి ఇంటింటికి తిరిగి వివరించారు.తెలుగుదేశం ప్రభుత్వంలో మాత్రమే మండలంలో అభివృద్ధి కార్యక్రమంలో జరిగాయన్నారు. జనసేనతో కలిసి టిడిపి ప్రభుత్వం ఏర్పాడటం జరుగుతుందని,వెంటనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరిస్తామన్నారు.మహిళల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం అని అన్నారు.పెరిగిన,చార్జీలు,ధరలతో కుటుం బాలను పోషించుకోవడం ఇబ్బందిగా ఉందని రాబోయే ఎన్నికల్లో వైసిపి ఓటమిని ఎవ్వరూ ఆపలేరని చెప్పారు.99 శాతం హామీలు నెరవేర్చామని జగన్‌రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నాడు.అలా అయితే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఎందుకు ఉందో చెప్పాలని నాగేశ్వరరావు ప్రశ్నిస్తున్నారు.వైసిపి హామీలను నెరవేర్చకపోవడంతో ఓటమి ఖాయం అని తెలిసే ఇన్‌చార్జీలను,ఎమ్మెల్యేను మారుస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు,ప్రధానకార్యదర్శి విశ్వనాథపురం గ్రామ సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు,గ్రామపార్టీ అధ్యక్షులు గాలంకి ప్రసాద్,టిడిపి నాయకులు పూరిమిట్ల మాల్యాద్రి,బింకం శేషయ్య, చింతోటి బాలకోటయ్య,అడపా రంగయ్య,కిలారి రమణయ్య, నీలం బ్రహ్మారెడ్డి, జంపాల శివ,గొల్లపల్లి వెంకటేశ్వర్లు ,అర్థాకుల చిన్నసత్యం తదితరులు ఉన్నారు.

కందుకూరులో..

లింగసముద్రంలో..

పెండింగ్ బకాయిలు చెల్లించాలి : యుటిఎఫ్

నెల్లూరు :ఉద్యోగ, ఉపాధ్యాయులకు గత మూడేళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ పోరుబాట పట్టిందని రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.వి. శేషులు, జీ.వి చలపతి శర్మ, అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి. అచ్చయ్య పేర్కొన్నారు. బుధవారం యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ధర్నా చేపట్టారు. యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా వారి పొదుపు ఖాతాలో ఉన్న మొత్తాలు లోన్ల రూపంలో తీసుకొనుటకు కూడా అవకాశం లేని పరిస్థితి కల్పించాదన్నారు. ఉపాధ్యాయులకు నెల మొదటి తారీఖున వేతనాలు అందిం చలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. ఈ ధర్నాను పూర్వపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాబు రెడ్డి ప్రారం భించారు. జిల్లా కార్యదర్శి ఎన్. సురేంద్రబాబు, జి. దయాకర్, ప్రాంతీయ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

పిఎంపిల సేవలు అభినందనీయం

నెల్లూరు : పేదల ఆరోగ్య సంరక్షణలో పిఎంపల పాత్ర ఎంతో కీలకమని నారాయణ మెడికల్ గ్రూప్ ఇనిస్టిట్యూట్ ఎజిఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిఎంపి 61వ వ్యవస్థాపక దినోత్సవం ఎంజిఎస్ కళ్యాణమండపంలో జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న భాస్కర్ రెడ్డితోపాటు డాక్టరు అశ్విన్ కుమార్, నారాయణ డెంటల్ కాలేజీ కోఆర్డినేటర్ కొలపర్తి వెంకట సునీల్ కుమార్ మాట్లాడారు. తొలుత పిఎంపి అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్కే భరద్వాజ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పిఎంపి సభ్యులు అందరికి సాధన ఆర్థోపెడిక్ ఫ్యామిలీ హెల్త్ కార్డులు అందజేశారు. డాక్టర్ పి. చైతన్య కుమార్ రెడ్డి, డాక్టర్ పి. వినీల రెడ్డి, డాక్టర్ కె. చిరంజీవి, డాక్టర్ పి.శ్రీలత రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, న్యాయ సలహాదారు పి. రమాదేవి, జిల్లా నాయకులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నంద్యాల మాలిని, సిహెచ్. వీరయ్య ఉన్నారు.

'ఎస్ఎస్ఎ' ఉద్యోగుల సమ్మె

నెల్లూరు :సమగ్ర శిక్షా ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవదిక సమ్మె బుధవారం నాటికి 8వ రోజుకు చేరింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతుగా యుటిఎఫ్ నాయకులు పి.బాబు రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలే తప్ప ఉద్యోగుల ప్రయోజనాలు పట్టడం లేదన్నారు. మాజీ ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, టీచర్స్ ఎంఎల్‌సిగా పోటీ చేసిన ఎల్‌సి రమణారెడ్డి, బిఎస్‌పి జిల్లా నాయకులు, సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా జెఎసి నాయకులు సంఘీభావంగా మాట్లాడారు. ఉద్యోగుల పక్షపాతి అని చెప్పుకునే ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మా సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాన్నారు.

వ్యవసాయరంగం నిర్వీర్యం : టిడిపి

తోటపల్లిగూడూరు :వైసిపి ప్రభుత్వ పాలనలో వ్య వసాయ శాఖ నిర్వీర్యమైందని, ఫలితంగా రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని టిడిపి మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి విమర్శిం చారు. బుధవారం తోటపల్లి గూడూరులోని తహశీల్దార్ కార్యాలయం వద్ద తుఫాన్ పరిహారం కోఉతూ టిడిపి ఆందోళన చేపట్టింది. సురే ష్ రెడ్డి మాట్లాడుతూ మిచౌంగ్ తుపాన్ బాధిత రైతులను ఆదుకోవాలన్నారు. టిడిపి ఆందోళన ముం దస్తు స మాచారం అందుకున్న తహశీల్దార్ లావణ్య ఆఫీసుకు రాకుం డా ముఖం చాటేసినట్లు తెలి సింది. టిడిపి నాయకులు వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ శివయ్యకు అందజేశారు. సర్పంచ్ ఇంగిలేల వెంకట చైతన్య కుమార్, ఎంపీ టీసీ కొణతం రఘుబాబు, మా జీ ఎంపీపీ నిర్మలమ్మ, మాజీ ఎంపీటీసీ మన్నెం మధుసూద న్, పాకం వెంకయ్య, ముత్యాల శ్రీనివా సులు, మన్నెం జితేంద్ర ఉన్నారు.



యూనియన్ బలోపేతానికి కృషి

మాట్లాడుతున్న నంద ఓబులేసు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రదేశ్‌లో ఏపి బహుజన ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నిర్మాణం పటిష్టతకు కృషి చేయాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా లీగల్ అడ్వైజర్ నంద ఓబులేసు పేర్కొన్నారు. ఏపి బహుజన ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే, నారాయణస్వామి, పెరియార్ రామస్వామి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కాన్షిరాం లాంటి మహనీయుల త్యాగఫలమే ఇవాళ మనం ఈ స్థాయికి ఎదగగలుగుతున్నామన్నారు. ఈ ఏపి బహుజన ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్ మస్తానయ్య, సెక్రటరీ కె.విక్టర్ మాట్లాడుతూ యూనియన్ ఏర్పడిన క్రమంలో 5,6మంది సభ్యులతో ఏర్పడిన యూనియన్ ఇప్పుడు దాదాపు 56 మందితో యూనియన్ బలపడిందన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొండలరావు సెక్రటరీ బాలాజీ, ఎఎస్‌పేట ఎఇ నిరంజన్, కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు రామకృష్ణ, జ్యోతి, శ్రీనివాసులు, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

వెంకటరమణయ్యకు సన్మానం

- ఎస్ఐ పరీక్షల్లో పాసైన సబ్‌జైల్ కానిస్టేబుల్

ప్రజాశక్తి-కావలి : ఎస్ఐ పరీక్షల్లో పాసైన కావలి సబ్‌జైలు కానిస్టేబుల్ సోమనాథం వెంకట రమణయ్యను సబ్‌జైలు ఆవరణలో జిల్లా సబ్‌జైలు అధికారి ఎస్.వెంకటేశ్వర రావు బుధవారం అభినందనలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ ఎఎస్‌పేట మండలం కావలి ఎడవల్లి గ్రామానికి చెందిన సోమనాథం వెంకటరమణయ్య కావలి సబ్ జైలు కానిస్టేబుల్‌గా పనిచేస్తూ, ఎస్ఐ పరీక్షల్లో పాస్ అయినందుకు అభినందనలతో సత్కరించారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ సోమనాథం వెంకటరమణయ్య మంచి ప్రవర్తనతో వృత్తికి గౌరవం తెస్తూ, ఎస్ఐ పోటీ పరీక్షల్లో గెలుపొందడంలో వారు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు కావడం చాలా సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో కావలి సబ్‌జైలు అధికారి సుబ్బయ్య, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టువ్యాధి సర్వే ప్రారంభం

ప్రజాశక్తి-సీతారామపురం : సీతారామపురం పిహెచ్‌సి పరిధిలో జరుగుతున్న 5వ విడత కుష్టు సర్వేను మెడికల్ ఆఫీసర్ ఎ.స్వప్న ప్రారంభించి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ శరీరంపై రాగి వర్ణపు పాలిపోయిన మచ్చలు ఉన్నా, బుడిపెలు ఉన్నా పిహెచ్‌సికి వచ్చి చూపించుకోవాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్, ఎంపిహెచ్‌ఇఒ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో స్థానిక సచివాలయం-1 పరిధిలోని సీతారాంపురం రోడ్డు ఏరియాలో జరుగుతున్న కుష్టువ్యాధి ఎల్‌సిడిసి సర్వేను గండిపాలెం వైద్యాధికారిణి డాక్టర్ ఎం.శివకల్పన పరిశీలించారు. కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి కె.వెంకటసుబ్బయ్య, సిహెచ్‌ఒ శివకుమారి, సూపర్‌వైజర్లు చెన్నయ్య, రజినమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మహిమలూరు వైద్యాధికారులు డాక్టర్ అనూష కుమారి, డాక్టర్ దేవానంద్ ఆధ్వర్యంలో బుధవారం ఆత్మకూరు మండల రూరల్ పరిధిలో అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఆశా వలంటీర్లు, వైద్య సిబ్బంది ఇంటింటా తిరిగి ప్రజలకు కుష్టు వ్యాధి గురించి అవగాహన కలుగజేశారు. కార్యక్రమంలో ఆశా వలంటీర్లు, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది, ఆశా వలంటీర్లు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులు ఐక్యంగా ఉండాలి

ప్రజాశక్తి-కావలి : ప్రభుత్వాలు మెడలు వంచాలంటే నాయీ బ్రాహ్మణుల ఐక్యతతోనే సాధ్యమని నాయీ బ్రాహ్మణ రాష్ట్ర సేవా సంఘం అధ్యక్షుడు ఉప్పుటూరి బాలగురుస్వామి పేర్కొన్నారు. విజయవాడ పట్టణంలోని గుణదల గంగిరెడ్డుల దిబ్బలో గల నాయీ బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం, సంగీత పాఠశాలలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం రాత్రి భారీ ఎత్తున నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి భారీ ఎత్తున నాయీ బ్రాహ్మణ నాయకులు, నాయకురాళ్లు, సంఘ సభ్యులు భారీ ఎత్తున తరలివచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కొప్పర్ల నాగరాజు, తగరకుంట మనోహర్, కోశాధికారి జిడుగు అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అభినవ్‌రెడ్డి చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు వారు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, సర్పంచ్‌లు కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, సామ్రాజ్యం జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ ఎస్థాని, ఉపాధ్యక్షులు షేక్ ముర్తుజా హుస్సేన్, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, మాజీ మండల ఉపాధ్యక్షులు బాలిబోయిన శ్రీనివాసులు, నాయకులు ఇత్తడి రమణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎపై ఆరోపణలు తగవు

ప్రజాశక్తి-కావలి : ఇటీవల జరిగిన మీరా స్వాముల గంథ మహోత్సవానికి కావ్య కృష్ణారెడ్డి ఈ సంవత్సరం చందా ఇవ్వలేదని, 18వ తేదీ వరకు ఎదురు చూసి, చివరకు కుదరక ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి విషయం చెప్పి, అయన నుండి ఆర్థికసాయం పొంది, గంథమహోత్సవం ఘనంగా నిర్వహించామని, సహాయం చేసినందుకు ఎం.ఎల్.ఎ.కు ధన్యవాదాలు చెబుతున్నామని జెండా చెట్టు, దర్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ తెలిపారు. బుధవారం దర్గా వద్ద కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన, కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడారు. ఈ ప్రెస్‌మీట్‌లో దర్గా కమిటీ సభ్యులు ఎస్థాని, వాహిద్, ఉత్తరం పేట సున్ని మసీద్ అధ్యక్షులు అన్సారి బాషా, వైసిపి నాయకులు షాహుల్ హమీద్, మహమ్మద్ మునీర్, నవాజ్ ఖాన్, షేక్.పండు, జానీ, వలి, షఫీ, గౌస్ బాషాలు పాల్గొన్నారు.

జనసైనికులను కలిసిన బొల్లినేని

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని జనసేన నాయకులు కృష్ణంశెట్టి దిలీప్‌కుమార్‌ను బుధవారం తన స్వగృహంలో మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకట రామారావు భేటీ అయ్యారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపి, జనసేన కలిసి నియోజకవర్గంలో పోటీ చేస్తుందని టిడిపి ఎంఎల్‌ఎగా బొల్లినేని వెంకట రామారావుగా పోటీ చేస్తున్నానని తనను జనసేన సైనికులు టిడిపి కార్యకర్తలు అఖండ మెజార్టీతో గెలిపించాలని కృష్ణంశెట్టిని తన స్వగృహంలో కలిసి వివరించారు. బిజ్జం కృష్ణారెడ్డి, ఉసా మధు, బొగ్గవరపు వేణు, కృష్ణంశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

బస్సుయాత్ర ఓ చరిత్ర

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని నార్తు రాజుపాలెంలో మంగళవారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్ర సువర్ణ అక్షరాలతో చరిత్రలో నిలిచిపోతుందని ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అభివర్ణించారు. మండలంలోని నార్త్ రాజుపాలెం వైసిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌ఎ మాట్లాడుతూ సాధికార యాత్రకు కనివిని ఎరుగని రీతిలో జనం తరలి రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమం నిర్వహణకు కమిటీలు ఏర్పాటు చేయగా అందులోని పార్టీ నాయకులు కార్యకర్తలు రోడ్డుపై రాత్రింబవళ్లు నిలబడి పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఎపిడిఎల్‌డిఎ చైర్మన్ జి విజయకుమార్, డిఎఎబి ఎఎంసి చైర్మన్లు డి నిరంజన్ బాబు రెడ్డి, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, సర్పంచ్ బి.సుప్రియ. వైసిపి మండల కన్వీనర్ జి.వెంకట శేషయ్య, ఎం సుబ్బారెడ్డి, సిహెచ్ సతీష్ రెడ్డి, నవీన్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు కే శ్రీనివాసులురెడ్డి, నాయకులు ఏ మోహన్‌కృష్ణ, పి అచ్యుత్ రెడ్డి, మాణిక్యరావు, మల్లారెడ్డి, ఎమ్‌డి కరిముల్లా, బొచ్చు శ్రీనివాసులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరలో 'గెస్ట్‌లెక్చర్'

ప్రజాశక్తి-కొడవలూరు : శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజ్‌లో "ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ – డిజాంగో ఫ్రేమ్ వర్క్" పై గెస్ట్ లెక్చర్ జరిగింది. డాక్టర్ జె.ప్రదీప్ కుమార్, ప్రొఫెసర్, సిఎస్ఇ మల్లారెడ్డి యూనివర్సిటీ, హైదరాబాద్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. సిఎస్ఇ, ఎంసిఎ విద్యార్థులు ఈ ప్రోగ్రామ్‌కు హాజరయ్యారు. ఉద్యోగాభివృద్ధిలో దాని పాత్రను చక్కగా విశదీకరించారని ప్రిన్సిపల్ డా వి అనిల్ కుమార్ తెలిపారు. డాక్టర్ నాగేంద్ర, రాజశేఖర్ పాల్గొన్నారు.

గ్రామీణ ఆణిముత్యాలను దేశానికి అందిస్తాం..

ప్రజాశక్తి-బిట్రగుంట : గ్రామీణ ప్రాంతాల్లో ఆణిముత్యాలను దేశానికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కప్పరాల తిప్ప గ్రామంలో ఉన్నది సెయింటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలను బుధవారం ఎంఎల్‌ఎ ప్రారంభించారు. మండల వైసిపి కన్వీనర్ వీరరఘు, నాయకులు డేవిడ్‌పాల్, సాల్మన్ రాజ్, సురేష్, చల్ల జ్యోషి, పీట్ల మహేష్, మేకల శ్రీను, ఎకె సుందర్ రాజ్, ఎస్ఐ శేఖర్‌బాబు, క్రీడాకారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎల ఇళ్ల ఎదుట అంగన్‌వాడీల నిరసనలు

కావలి ఎంఎల్‌ఎ ఇంటి ముందు బైఠాయింపు

ఆత్మకూరు ఎంఎల్‌ఎ ఇంటి ముందు నిరసన

ప్రజాశక్తి-కావలి రూరల్ : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని చేపట్టిన నిరవధిక సమ్మె నేటికి 16వ రోజుకు చేరింది. అందులో భాగంగా కావలిలో మూడోరోజు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించి అనంతరం భారీ ర్యాలీగా ముసునూరు వద్ద ఉన్న ఎంఎల్‌ఎ ఇంటి వద్దకు చేరుకున్న అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లు అనంతరం ఎంఎల్‌ఎ ఇంటి వద్ద బైఠాయించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎంఎల్‌ఎ ఇంటి వద్ద లేకపోవడంతో అక్కడే మీడియాతో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహానాబేగం మాట్లాడుతూ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఎంఎల్‌ఎలను కలిసి సమస్యలను చెప్పుకోవాలని పిలుపునిచ్చారని, అందులో భాగంగానే ఎంఎల్‌ఎల ఇంటి వద్దకు వచ్చామని, ఆయన ఇంటిలో లేనందున సమస్యలను చెప్పుకోలేకపోయామని తెలియజేశారు. 16రోజులుగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సెంటర్లను మూసివేసి ఆందోళన చేస్తూ ఉంటే ప్రభుత్వం నాలుగు సార్లుగా యూనియన్ నాయకులతో చర్చలు జరిపిందని పాతపాటే మళ్లీ పాడారన్నారు. సమస్యలను పరిష్కరించకపోవడం చాలా దారుణమని, అక్కాచెల్లెళ్ల పాలన అని చెప్పిన ముఖ్యమంత్రి అక్కాచెల్లెళ్లు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తుంటే చెప్పిన మాట గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. తాను అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరిస్తానని తెలంగాణ రాష్ట్రం కంటే ఎక్కువ జీతం ఇస్తానని హామీనిచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను తుంగలో తొక్కారని ఇదేమి న్యాయమని దుయ్యబట్టారు. ఎంఎల్‌ఎ కూడా ముఖ్యమంత్రి దృష్టికి అంగన్‌వాడీల సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని పరిష్కారం అయ్యేంత వరకు తమ ఆందోళన ఇంకా కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ సంఘం గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, వ్యకాసం నాయకులు తాళ్లూరి మాల్యాద్రి, నాయకులు ఎస్‌కె అమీర్ బాషా, సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్ అంగన్‌వాడీ యూనియన్ నాయకులు రఘురావమ్మ, సుభాషిని, వజ్రమ్మ, సౌజన్య, రజిత, పెంచలమ్మ, హిమబింధు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్రవ్యాప్తంగా పిలుపుమేరకు గత 16రోజుల నుండి అంగన్‌వాడీల సమస్యల కోసం నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా యూనియన్లతో చర్చలు విఫలం కావడంతో బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి తమ నిరసన గళాన్ని తెలియజేశారు. స్థానిక ఎంఎల్‌ఎ లేకపోవడంతో కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్ మున్నాకు వినతిపత్రం అంగన్‌వాడీ కార్యకర్తలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, సిఐటియు గౌరవ అధ్యక్షులు కొప్పోలు డేవిడ్ రాజు అంగన్‌వాడీ కార్యకర్తలకు మద్దతు తెలిపారు. ఆత్మకూరు అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పి.రాధమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తమ ప్రధాన సమస్యను నెరవేర్చలేదని దానిని ఖండిస్తూ నేటి నుండి తాము సమ్మెను తీవ్రతరం చేస్తూ కొనసాగిస్తున్నా మన్నారు. తమ సమస్య పరిష్కరించే వరకు దీక్షా శిబిరం నుండి ఇళ్లకు వెళ్లమని తెలిపారు. కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు రమణమ్మ, రూతమ్మ, విజయలక్ష్మి, విజయమ్మ, జమీల, శ్రీదేవి, కామేశ్వరీ, వెంకటరమణమ్మ, విజయభారతి పాల్గొన్నారు.

అనంతసాగరంలో రాస్తారోకో..

ప్రజాశక్తి-అనంతసాగరం : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలతో జరిపిన చర్చలు విఫలమవడంతో బుధవారం అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్ అండ్ హెల్పర్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, వ్యకాసం జిల్లా కార్యదర్శి మంగల పుల్లయ్యలు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను నేరవేర్చమని నిరసనలు తెలుపుతున్నారన్నారు. కనీస వేతనం రూ.26వేలు, పిల్లలకు సరఫరా చేసే పాలు, గుడ్లు నాణ్యమైనవి అందించాలన్నారు. మినీ అంగన్‌వాడీలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, ఆవాజ్ మర్రిపాడు మండల కార్యదర్శి రహంతుల్లా, అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సునీత, లక్ష్మి, సుబ్బమ్మ, వసుంధర, నూర్జహాన్, భాగ్యమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

సిఎం, మంత్రుల మాస్క్‌లతో అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : అంగన్‌వాడీల 16వ రోజు సమ్మెలో భాగంగా బుధవారం అంగన్‌వాడీ వర్కర్లు వినూత్న నిరసన చేపట్టారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఎం, మంత్రుల మాస్కులు వేసుకొని వినూత్నంగా కబడ్డీ ఆటను ఆడారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ జిల్లా సిఐటియు కార్యదర్శి కటారి అజయ్‌కుమార్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాస్కులు వేసుకున్న వైసిపి నేతలతో కబడ్డీ ఆడుకున్నారు. ఈ సందర్భంగా కటారి అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ సమస్యలు త్వరలో పరిష్కరించుకుంటే ప్రభుత్వం 2024లో కుప్పకూలడం ఖాయమన్నారు. అంగన్‌వాడీ కనీస డిమాండ్లైన రూ.26వేల వేతనం, గ్రాడ్యుటీ అమలు, రిటైర్డ్ బెనెఫిట్స్, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా చేయడం వంటి వాటిని నెరవేర్చాలన్నారు. పాదయాత్రలో భాగంగా అంగన్‌వాడీలకు జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను ఎలా మర్చిపోయారని ప్రశ్నించారు. అంగన్‌వాడీ వర్కర్లపై చిన్నచూపు తగదన్నారు. తమ డిమాండ్లు నెరవేరే వరకూ ఉద్యమాన్ని విరమించబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు దయాసాగర్, కోనేటి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో అంగన్‌వాడీ మృతి

ప్రజాశక్తి-సంగం : మండలంలోని తరుణవాయి గ్రామంలోని దాసరిపాలెంలో వనజమ్మ (47) అనే అంగన్‌వాడీ టీచర్ గుండె పోటుతో మృతి చెందింది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్‌వాడీ టీచర్ల సమ్మెలో భాగంగా ఆమె సమ్మెకు వెళ్లే క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలింది. వెంటనే పక్కనే ఉన్న అంగన్‌వాడీ ఆయా, అంగన్‌వాడీ టీచర్ భర్తకి ఫోన్ చేయగా వెంటనే ఆయన వాహనంలో బుచ్చిరెడ్డిపాలెం వైద్యశాలకు తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మండలంలోని అంగన్‌వాడీ టీచర్లందరూ అంగన్‌వాడీ వనమ్మ మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. వనమ్మ ప్రతిరోజూ అంగన్‌వాడీ టీచర్ల సమ్మెకు హాజరయ్యేవారన్నారు. ప్రభుత్వం జీతాలు పెంచకపోవడంతో పాటు రెండు నెలలు జీతాలు ఇవ్వకపోవడంతో మానసిక ఒత్తిడితోనే ఆమె చనిపోయిందని వారు వాపోయారు. మృతి చెందిన అంగన్‌వాడీ టీచర్ వనమ్మకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని డిమాండ్ చేశారు.

- రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు : మానసిక ఆందోళనతో మృతి చెందిన అంగన్‌వాడీ వర్కర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. బుధవారం ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం తరుణవాయి గ్రామానికి చెందిన వనజమ్మ (47) మానసిక ఆందోళనతో గుండెపోటుతో మృతి చెందింది. ఆ కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియో, కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు టివివి ప్రసాద్, కె.అజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.రెహనాబేగం

ప్రజాశక్తి-కావలి రూరల్ : అంగన్‌వాడీ వర్కర్ల డిమాండ్ల పరిష్కారం కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 16వ రోజుకు చేరింది. వారి డిమాండ్ల పరిష్కారానికి నాలుగు సార్లు ప్రభుత్వం చర్చలకు పిలిచి సానుకూలంగా స్పందించక పోవడంతో తమకు న్యాయం జరుగుతుందా లేదా అనే ఆవేదనతో కుంగిపోయి ఆత్మకూరు ప్రాజెక్టు దగ్గర జరిగే ఆందోళనకు బయల్దేరిన సంగం మండలం తరుణవాయి గ్రామం గాంధీ గిరిజన కాలనీకి చెందిన ఇండ్ల వనజమ్మ (47) గిరిజన అంగన్‌వాడీ ఆందోళనకు కొంతదూరం పోయేసరికి హఠాత్తుగా కళ్లు తిరుగుతున్నాయని, పక్కనే ఉన్న హెల్పర్‌కు చెప్పి కుప్పకూలిపోయి అక్కడే మరణించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడీలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారి డిమాండ్లను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నందున అంగన్‌వాడీలు రకరకాలుగా ఆందోళనలో చెందుతున్నారని మానసిక వేదనకు గురవుతున్నారని అందులో భాగంగానే ఆమె చనిపోవడం జరిగిందని దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన ఇండ్ల వనమ్మ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియో అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మోకాళ్లపై కూర్చొని కార్మికుల నిరసన

మోకాళ్లపై కూర్చొని కార్మికుల నిరసన

ప్రజాశక్తి-కావలి రూరల్ : మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం పారిశుధ్య కార్మికులు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలుగా కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని ఎన్నోసార్లు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయినప్పటికీ కాలయాపన చేశారే తప్ప సమస్యలు పరిష్కరించలేదన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా మన ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాను అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీనిచ్చారని, ఇంతవరకు ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. పైపెచ్చు పనికి తగిన వేతనాలు ఇవ్వడం లేదని, తక్కువ జీతాలతో ఎక్కువ పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. కరోనాలో ప్రాణాలను ఫణంగా పెట్టి పనులు చేసిన కార్మికులకు వేతనాలు పెంచడం పర్మినెంట్ చేయడం న్యాయమైనదేనని, ప్రభుత్వం వారిని పేర్మినెంట్ చేయకపోగా కనీస వేతనాలు కూడా అమలు చేయకుండా డైలీ కార్మికుల పేరుతో నెలకు రూ.8వేలు, రూ.9వేలు ఇచ్చి శ్రమ దోపిడీ చేస్తుందన్నారు. ఈ జీతాలతో కుటుంబాలు ఎలా గడుస్తాయని పెరిగిన ధరలతో కొని తినలేని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని ప్రభుత్వానికి ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తురక సీనయ్య బిడదల మహేష్, కే బాబు క్రాంతి, ఒంగోలు రమేషు, మహిళా నాయకులు పల్లెపాటి అనిత, లేటి రాజ్యలక్ష్మి, వెంకట లక్ష్మీకాంతమ్మ, నారాయణమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ కోసం మున్సిపల్ కార్మికుల నిర్వాసిత సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకుంది. సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్, సిఐ టియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, సిఐటియు గౌరవ అధ్యక్షులు డేవిడ్ రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంట లక్ష్మీపతి కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేంద్ర, రిజ్వాన్, రూబిన్, గురవయ్య పాల్గొన్నారు.

'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-కావలి : స్థానిక 2వ వార్డులో వైసిపి నాయకులు ఆధ్వర్యంలో "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం బుధవారం నిర్వ హించారు. ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి అక్కడి ప్రజలు ఘనస్వాగతం పలికారు. హార తులతో సత్కరించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, 2వవార్డ్ నాయకులు ఎమ్‌డి.మునీర్, ఎస్.కె. జానీ, షేక్ వలీ, షేక్ పండు, బాపిరెడ్డి, బాలాజీ, సుబ్రహ్మణ్యంయాదవ్, సుబ్బారెడ్డి, సన్నిబోయిన శ్రీనివాసులు, మాజీ ఎఎంసి డైరెక్టర్ కాటా శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, ఆత్మకూరి రాజేష్, పుల్ల.శ్రీనివాసులురెడ్డి, జె.సి.ఎస్. కన్వీనర్ నాగం శ్రీనివాసులు, ప్రళయ కావేరి భాస్కర్, నాగచారి, కలికి శ్రీహరిరెడ్డి, మండలి కృష్ణారావు, కనుమర్లపూడి నారాయణ, తదితరులున్నారు.

1వ తేదీన జీతాలివ్వాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ప్రతినెలా 1వ తేదీనే జీతాలివ్వాలని, పి.ఎఫ్., ఎ.పి.జి.ఎల్. ఐ., డి.ఎ.లు తదితర ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ యు.టి.ఎఫ్. ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్.డి.ఒ. కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ బి.శ్రీదేవి, జిల్లా కార్యదర్శి బి.మాధవరావు, జి.వేణుగోపాల్, షేక్.ముజి బున్నిసా, తోట వెంకటేశ్వర్లు, ఎస్.వి. దుర్గా ప్రసాద్, షేక్.బాబ్జాన్, షేక్.జీలానిబాషా, జి.శ్రీనివాసరావు, ఐ.హెచ్.ఎల్. ప్రసాద్, ఎం.రమేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఉపాధ్యాయులు ఉద్యోగులకు రావాల్సిన పిఆర్‌సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి.శివప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆత్మకూరు, ఎఎస్‌పేట, మర్రిపాడు, అనంతసాగరం, మండలాలతో కలుపుకొని ఉపాధ్యాయులకు ఉద్యోగులకు రావాల్సిన పి.ఆర్.సి బకాయిలు, డిఎ బకాయిలు, ఎపిజిఎల్ఐ లోన్లు బకాయిలు, పిఎఫ్ బకాయిలు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతూ తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం నుండి బిఎస్ఆర్ సెంటర్ వరకు ఉపాధ్యాయుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిఎస్ఆర్ సెంటర్‌లో 6గంటల సమయంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి శివప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎం.గంగాధరం, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు ఎస్ వి ప్రసూన, ఎఎస్‌పేట యుటిఎఫ్ అధ్యక్షులు సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ మల్లికార్జున, అనిత, తబిత రాణి, అనంతసాగరం మండలం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, కే పెంచలయ్య, మర్రిపాడు మండలం యుటిఎఫ్ మండల అధ్యక్షులు సుధాకర్ యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు తాలూకా ఆఫీస్ దగ్గర పెండింగ్ డిఎ, పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలని పిఎఫ్, ఎపిజిఎల్ఐ, లోన్లు సకాలంలో మంజూరు చేయాలని, సిపిఎస్ మ్యాచింగ్ గ్రాంట్, పార్ట్ ఫైనల్ విత్ డ్రాయల్‌లను త్వరితగతిన మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కోవూరు తహశీల్దార్ ఆఫీస్ ఆవరణంలో ముందుగా నిర్ణయించిన రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 6గంటలు దగిన నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కోశాధికారి ఎ.మురళీధర్ రావు మాట్లాడారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి భారతి, ఖాజావలి, విడవలూరు, కొడవలూరు, అల్లూరు, కోవూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, రాష్ట్ర కౌన్సిలర్ సీనయ్య, రమణమూర్తి, రమణకుమార్, రవీంద్ర బాబు, ప్రభాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని యుటిఎఫ్ నాయకులు ధర్నా చేపట్టారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నియోజకవర్గ యుటిఎఫ్ ఉపాధ్యాయులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య పలువురు నాయకులు మాట్లాడారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు బోగ్యం శ్రీనివాసులు, ఉదయగిరి మండల నాయకులు రామకృష్ణ, సుబ్బారెడ్డి, ఫణి, అక్బర్, నాయబ్, ఉదయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-కావలి : మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ విద్యార్థులకు తెలిపారు. బుధవారం బి.కామ్, బిబిఎ విద్యార్థులకు ఎపిఐటిఎ, ఆధ్వర్యంలో "ఫైనాన్సియల్ లీటరసీ" అనే అంశంపై వర్చ్యువల్ క్లాస్‌ను నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో సృజన్, చంద్రశేఖర్‌లు విద్యార్థులకు శిక్షణ అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు కృషి

మాట్లాడుతున్న మావులూరు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని కొమరిక పంచాయతీలో ప్రభుత్వ భవనాల సముదాయానికి రోడ్డు, ప్రహరీ గోడకు కావాల్సిన రూ.లక్షల నిధుల మంజూరుకు కృషి చేస్తానని వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. మండలంలోని కొమరిక గ్రామ పంచాయతీ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ వంటి భవనాలను బుధవారం వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కొమరిక గ్రామ వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో నాయకులతోపాటు కార్యకర్తలు కష్టపడి స్థానిక ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు. అనంతరం రైతులు ఆయనతో మాట్లాడుతూ మూడు భవనాల సముదాయానికి రక్షణగా సిమెంట్ రోడ్డుకు, ప్రహరీ గోడకు పది లక్షల నిధులు మంజూరు చేయాలని మావులూరు శ్రీనివాసులు రెడ్డిని కోరారు. దానిపై సానుకూలంగా స్పందించిన మావులూరు శ్రీనివాసులరెడ్డి స్థానిక ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డితో చర్చించి నిధులు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి, వైసిపి మండల రైతు విభాగం అధ్యక్షులు గూడూరు శివకుమార్, గూడూరు సురేష్ రెడ్డి, వేణుంబాక మహీధర్ రెడ్డి, వైవి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించు కోవచ్చుని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు రెండో రోజు కూడా వివిధ సచివాలయాల పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. చెర్లో ఎడవల్లి సచివాలయ క్రీడాకారులు మహిమలూరు జెడ్‌పి హైస్కూల్లో క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు. మండల అధ్యక్షులు కేత వేణుగోపాల్ రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. నువ్వూరుపాడు, వాసిలి సచివాలయ పరిధిలోని క్రీడాకారులు ఆత్మకూరు గవర్నమెంట్ హై స్కూల్‌లో పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను ఎంపిడిఒ ప్రారంభించారు. పిఇటిలు తిరుపతయ్య, శ్రీదేవి, సురేష్, కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని బుధవారం ఆర్‌డిఒ మధులత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయిలో వివిధ నైపుణ్యాలు కలిగిన వారిని ఎంపిక చేసి వారిని మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్రికెట్ ఖోఖో వాలీబాల్ కబడ్డీ వంటి ఆటలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ ఆటల వల్ల వ్యాయామం, స్పోర్ట్స్ వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఎక్సర్‌సైజులు చేయడం వల్ల బీపీ లాంటివి కంట్రోల్లో ఉంచగలుగుతామని, టైప్ టు డయాబెటిస్ లాంటివి నిరోధించడంలో క్రియాశీలకంగా స్పోర్ట్స్ పనిచేస్తాయని తెలిపారు. ఆమె విద్యార్థులకు గ్లూకోజ్ ప్యాకెట్లు, అరటి పండ్లు అందించారు. ఆమెవెంట ఎంపిడిఒ నాగమణి, నందవరం సర్పంచ్ గాలిబోయిన రామ్మోహన్, గ్రామ రెవెన్యూ అధికారి తిరుమలరావు, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : అందరీ ఆరోగ్యం కోసం 'ఆడుదాం ఆంధ్రా' క్రీడలను నిర్వహిస్తున్నట్లు జిల్లా పశుగణాభివృద్ధి శాఖ డైరెక్టర్ బాదం వెంకట నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గణేశ్వర పురంలో రెండో రోజు జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడలను బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం చాలా బాగుందన్నారు. ప్రతియేటా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్.మల్లికార్జున రావు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాదీవెన యాత్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ ప్రజాదీవెన యాత్ర కార్యక్రమం గురువారం ప్రారంభమవుతుందని మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నుండి ఆదివారం వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించే, ఈ కార్యక్రమానికి ఉదయగిరి మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకట రామారావు అధ్యక్షులు జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచల బాబు యాదవ్, పరిశీలకులు వికాస్ హరికృష్ణ పాల్గొంటారని తెలిపారు. కావున క్లస్టర్ బూత్ ఇన్‌ఛార్జులు, టిడిపి అభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మహారాజశ్రీ ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో ఒంగోలు మరియు ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో,ఒంగోలు
OS No : 254/2014
కాకర్ల ఖాశింబీ .... ప్లెయిన్‌టిఫ్
వర్సెస్
షేక్ మోదీనమ్మ మరియు 17 అదర్స్ ..డేఫెండెంట్స్
To
D17) గాదంశెట్టి కాంతమ్మ
భర్త లేటు వెంకటేశ్వర్లు,వయస్సు 65 సంవత్సరాలు, బుచ్చిరెడ్డిపాలెం గ్రామం, మరియు మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా
నోటీసు
పై దావానెంOS No: 254/2014 లో మీరు 17వ డిఫేండెంట్ అయిఉన్నారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైకోర్టు వారి ఉత్తర్వుల మేరకు తేదీ :05-01-2024 న ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరు కావలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఇట్లు
తోటరాగ సుధారాణి
కాటుకూరి సంపత్‌కుమార్
డి.లక్ష్మీనారాయణ
మత్తేభం శ్రీనివాసరాజు
అడ్వకేట్స్,ఒంగోలు

In the Court of the VI Addl. District Judge : Nellore
E.P.No. 454 / 2018
Arbitration Case No.452/2013
M/s. **Shriram City Union Finance Ltd.,** Branch Office at Atmakur, Represented by its GPA **Sri K.V. Ramana**
- Award - Holder
Vs
1. Shaik Khajavali @ Shaik China Kahajavali, and others - J.Drs
Notice
To,
JDR-1. **Shaik Khajavali @ Shaik China Khajavali**, S/o **Khajamiya,** resident of Ananthasagaram (M), SPSR Nellore Dist-524302.
పై నెంబరున అవార్డు హోల్డర్ పై తెలిపిన కోర్టులో మీపై ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డర్ 21 రూల్ 22 నోటీసు నిమిత్తం **తే29-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
పేరేపి వేణుగోపాల్, బి.కాం., బి.ఎల్., అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.